# शब्द मेरे विचार सबके




संपादिका

सह - संपादन



श्रीमती अरुणा अग्रवाल

डॉ. खाजावली ईचनाळ

डॉ. अनुसया गायकवाड

डॉ. सुमन लता

संगीता अग्रवाल

शगुफ़्ता रहमान 'सोना'

## पुस्तक के सहयोगी रचनाकार







YouTube





MAKE IN INDIA

Available at amazon

geetaprakashan7@gmail.com



**नितिन टंडन**

प्रकाशक एवं पुस्तक विक्रेता

हैदराबाद - लखनऊ दिल्ली

978-93-340-9820-4

269/-

# शब्द मेरे विचार सबके

संपादिका
श्रीमती अरुणा अग्रवाल

सह - संपादन
डॉ. खाजावली ईचनाळ
डॉ. अनुसया गायकवाड
डॉ. सुमन लता
संगीता अग्रवाल
शगुफ़्ता रहमान 'सोना'

नितिन टंडन
प्रकाशक एवं पुस्तक विक्रेता
हैदराबाद - लखनऊ - दिल्ली

# क्या है ... शब्द मेरे विचार सबके

'शब्द मेरे विचार सबके' में क्या लिखें यह तो स्पष्ट था, पर कैसे लिखें यह समझ नहीं आ रहा था क्योंकि जब तक शब्द लेखक के अपने होते हैं, डायरी के पन्नों में सिमटे रहते हैं, तब तक वह केवल उसके अपने होते हैं पर जैसे ही वे शब्द प्रकाशित हो जाते हैं तब उसकी बातों को मानने वाले पाठकों की गिनती असीमित हो जाती है, क्योंकि लेखक ही सभ्य समाज या असभ्य समाज का निर्माता होता है।

लेखक के एक-एक अक्षर का एक-एक शब्द बनता है जो असल में देखा जाए तो देश का निर्माण करता है। इसलिए लेखक का यह दायित्व है कि कुछ लिखे तो सौ बार सोचे, समझे, मथे और स्वयं पर लागू करे इसके बाद ही कागज़ के पन्नों पर उकेरे तभी उस लेखनी का सार्थक परिणाम प्राप्त होगा।

सकारात्मक, नकारात्मक विचारों का टकराव हर जगह होता है तभी तो महाअमर शब्दों का निर्माण होता है। शायद इसीलिए विश्वविख्यात ज्योतिषाचार्य 'अनुज कुमार तिवारी जी महाराज' भागवत भूषण ने सही ही लिखा है - ''दास्तां सुनाऊ और मज़ाक बन जाऊँ,
इससे बेहतर है कि मुस्कुराऊँ और खामोश रह जाऊँ।''

**— संपादक मंडल**


| | | |
|---|---|---|
| प्रथम संस्करण | : | जुलाई, 2024 |
| सामग्री कॉपीराइट | : | संबंधित रचना के रचनाकार स्वयं |
| प्रकाशक | : | नितिन टंडन प्रकाशक एवं पुस्तक विक्रेता<br>4-2-771, रामकोट चौरस्ता,<br>हैदराबाद 500001 तेलंगाना भारत<br>सेल : 98492 50784<br>geetaprakashan7@gmail.com |
| ISBN | : | 978-93-340-9820-4 |

**डॉ एस कृष्ण बाबु** - *खुशहाली की कुंजी* ... 7
**दिनेश कमलेकर 'विनीत'** - *शिक्षा, शिक्षण और सूक्तियाँ* ... 14
**डॉ. आर. एन. शीला** - *जायसी की 'नागमती', मैथिलीशरण गुप्त की 'उर्मिला' तुलनात्मक* ... 15
**डॉ. रेनू कुमारी** - *समसामयिक परिदृश्य में आहार समस्या का विश्लेषण वैदिक और जैन परंपरा के संदर्भ में* ... 24
**डॉ. ए. बाबू** - *उत्तर आधुनिक समाज, दूरदर्शन, विज्ञापन और 'ग्रामीण जीवन'* ... 36
**फरिदा बानु** - *खिल उठेगी किरण-पुंज 'रात ढलेगी' कविता* ... 39
**मैमूद** - *डॉ. अनंत काबरा कृत 'गेरुवां गिरगिट' एक अध्ययन* ... 41
**शशि पाण्डे** - *आत्महत्या* ... 44
**पी. पांडुरंग राव** - *रामायण और महाभारत से राम और कृष्ण का तुलनात्मक अध्ययन* ... 46
*- A COMPARATIVE STUDY OF RAMA AND KRISHNA FROM RAMAYAN AND MAHABHARAT* ... 48
**డా.ఎస్. సత్యనారాయణ**
- ఉత్తరాంధ్ర కథా నేపథ్యం - వివిధ ఉద్యమాల ప్రభావం ... 50
**విల్లూరి అప్పల సత్యనారాయణ**
- నూతన జాతీయ విద్యావిధానంతోనైనా తెలుగు వెలగాలి ... 56


लेख / ARTICLE

**कविता / Poems / కవిత**

श्रीमती अरुणा अग्रवाल ... 62
*Dr. Khajavali Eachanal* ... 63
डॉ. अनुसया गायकवाड ... 64
डा सुमन लता ... 65
संगीता अग्रवाल ... 66
शगुफ्ता रहमान 'सोना' ... 67
फ़रज़ाना ... 68
पी. यादव 'ओज' ... 70
दयानन्द मिश्र ... 71
इंदु बारौठ (चारण) ... 72
डॉ रंजना पाटिल ... 74
उषा टिबड़ेवाल "चेन्नई" ... 75
डॉ लक्ष्मणाचार्य .म ... 76
वंदना रघु ... 77
टी. चौधरी ... 78
बी. रानी ... 79
सुधा ठाकुर ... 80
इंदिरा सी ठाकुर ... 81
वीएनवी पद्मावती ... 82
ओम प्रकाश शर्मा ... 83
डॉ प्रतिभा द्विवेदी ... 84

## నూతన జాతీయ విద్యావిధానంతోనైనా తెలుగు వెలగాలి

ప్రపంచంలో ఏ వ్యక్తీ రెండో వ్యక్తిలా ఉండదు. అలాగే ప్రపంచంలో ఏ భాషా (రెండో భాష)లా ఉండదు. కాకపోతే వ్యక్తుల మధ్య ఉండే రక్త సంబంధాల్లా పోలికల్లా కొన్ని కొన్ని భాషలకు కొన్ని కొన్ని సాదృశ్యాలు ఉంటాయి. అంతమాత్రం చేత ఏభాషా రెండో భాష కాదు. దేని ప్రత్యేకత దానిదే. దేని వైవిధ్యం దానిదే. ఈ భిన్నత్వ పరిరక్షణ మనందరి బాధ్యత. మనది తెలుగు భాష. ఉచ్చరించినట్లే రాయడం, రాసినట్లే ఉచ్చరించడం ముత్యాల కోవ వంటి అందమైన లేఖనం వంటివి మన తెలుగుభాష యొక్క ప్రత్యేకతలు. ఇన్ని ప్రత్యేకతలున్న మన తెలుగు భాష ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ త్వరలో ప్రమాదకర స్థితిలోనికి వెళుతుందని పండితులు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి సందర్భంలో కారు చీకటిలో కాంతి రేఖలా భారత ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం - 2020 ను తీసుకు వచ్చింది. దానిలో ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యం ఇవ్వాలన్న నేపథ్యంలో మన తెలుగు భాషను గురించి సంక్షిప్త పరామర్శే ఈ వ్యాసం.

**భాష - భాషలు** : "భాష్యతే ఇతి భాషా" - భాషింపబడేది భాష అని సంస్కృత నిర్వచనం. "మానవుడు తన మనస్సులోని అభిప్రాయాల్ని, ఆలోచనల్ని బహిర్గతం చేయడానికి ముఖావయవంతో చేసే అర్థవంతమైన ధ్వనుల సముదాయం భాష"[1]. భాషలో భావవ్యక్తీకరణ, భావగ్రహణము అనేవి ప్రధానమైనవి. భావవ్యక్తీకరణ చేసేవారిని వక్త అని, భావగ్రహణం చేసేవారిని శ్రోత అని అంటారు.

ప్రస్తుతం ప్రపంచంలో 6,000 భాషలున్నాయి. వీటిలో చాలా భాషలు ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయి. అంటే అవి త్వరలో అంతరించడానికి ఎక్కువగా అవకాశాలున్నాయి అని యునెస్కో చెబుతుంది. మన భారతదేశంలో గడిచిన 50 సం॥లలో 283 భాషలు అంతరించాయి. ఇలా అంతరించబోయే భాషలలో తెలుగు భాష కూడా ఉందని యునెస్కో నివేదిక (యునెస్కో అట్లాస్ ఆఫ్ ది వరల్డ్ లాంగ్వేజస్ ఇన్ డేంజర్) ఒక నివేదికలో తెలియజేసింది. ఈ నివేదిక తెలుగుభాషకు శరాఘాతం వంటిదని మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**భాషలు ఎలా అంతరిస్తాయి** : ఒక భాషను మాట్లాడే ప్రజానీకంలో 30 శాతం మందికి ఆ భాష చదవడం, రాయడం లే (రా)కపోతే ఆ భాష కాలక్రమంలో అంతరిస్తుందని యునెస్కో (యునెస్కో అట్లాస్ ఆఫ్ ది వరల్డ్ లాంగ్వేజస్ ఇన్ డేంజర్) నివేదిక తెలియజేసింది. నమ్మశక్యం కానట్లున్నా యునెస్కో నివేదిక శాస్త్రీయ

దృక్పథంతో తయారు చేయబడింది. దీని ప్రకారము భారతదేశంలో తెలుగుతో పాటు అనేక భాషలు అంతరించిపోయే జాబితాలో ఉన్నాయి. ఇకనైనా మనం కళ్ళు తెరవకపోతే మన తరువాతి తరాలవారు తెలుగును కోల్పోయే ప్రమాదముంది.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో తెలుగు మాధ్యమం( మీడియం) ప్రశ్నార్థకం?. తెలుగు విషయం (సబ్జెక్టు) ఆశ్చర్యార్థకం!. తెలుగు రాష్ట్రాలలో తల్లిదండ్రులు తమ పిల్లలు తెలుగు భాషను చదవక పోవడం గొప్పగా భావిస్తున్నారు. ఇలాంటి స్థితిలో భావితరాలకు తెలుగు ఎలా అందుతుంది!? అందుకే ఇలాంటి భాషలు కాల క్రమంలో అంతరించే ప్రమాదం ఉందని యునెస్కో నివేదిక తెలిపింది. ఆమధ్య ప్రముఖ భాషా పరిశోధకుడు,పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా నాయకుడు గణేశ్ డెవి ఒక ఇంటర్వ్యూలో అందించిన వివరాల ప్రకారం భారతదేశంలో ప్రతి రెండు నెలలకు ఒక భాష, సంవత్సరానికి ఆరు భాషలు అంతరిస్తున్నాయి2. భారతదేశంలో 1961 జనాబా లెక్కల ప్రకారం 1652 భాషలు ఉండేవి. 2011 జనాబా లెక్కలనాటికి అవి 1369 కి తగ్గాయి. గత అయిదు దశాబ్దాల్లో ఇలా 283 భాషలు అదృశ్యమయ్యాయని ఆయన చెప్పారు. భాష మన వారసత్వ సంపద. మన ముందుతరం తమ వారసత్వ భాషా ఆస్తిని కాపాడుకుంటూ మనకు ఎలా అందించారో మనం కూడా ఇలాగే ఈ వారసత్వ సంపదను మన తర్వాతి తరాలకు అందించాలి.అప్పుడు కదా మనం వారసులం అనిపించుకొనేది.అయితే ఆ వారసత్వానికి ఇప్పుడు ఇంగ్లీషు భాష రూపంలో ఒక సవాలు ఎదురయింది.నిజానికి ఇది సవాలు కాదు.ఇది ఒక చారిత్రక (వి)పరిణామం.అది ఎలా ఉత్పన్నం అయిందో పరిశీలిద్దాం.

**ఇంగ్లీషు భాష ఆధిక్యత** : పారిశ్రామిక విప్లవం తరువాత ఇంగ్లాడు, ఫ్రాన్స్ వంటి దేశాలు ప్రపంచంలో అనేక దేశాలను జయించి పరిపాలన చేసాయి. వీటిని వలసవాద దేశాలు లేదా సామ్రాజ్యవాద దేశాలు అని అంటారు. వలసవాద దేశాలతో పరిపాలించబడ్డ దేశాలను వలస దేశాలు అంటారు. (ఉదా. వలసవాద దేశం - ఇంగ్లాండ్. వలసదేశం - భారతదేశం.) వలసదేశాలలో పరిపాలనకు వలసవాద దేశాలుకు ఒక పరిపాలనా భాష కావలసి వచ్చింది. అప్పుడు స్థానికంగా ఉన్న వలస దేశాల ప్రాంతీయభాష(ల)ను కాదని వలసవాద దేశాలు తమ భాషను (ఇంగ్లీష్) పరిపాలన భాషగా మార్చి వేసాయి. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ వలస రాజ్యాలను పొంది "రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యం"గా పేరుపొందిన బ్రిటన్ ఈ విధంగానే తన మాతృభాష అయిన ఇంగ్లీషును తన వలసదేశాలలో పరిపాలనా భాషగా మార్చి

వేసింది. ఫలితంగా వలసదేశాల స్థానిక భాషలు, సంస్కృతులు నిరాదరింపబడి వలసవాద దేశాల భాషలు, సంస్కృతులు( ఇంగ్లీషు )ప్రోత్సహించబడ్డాయి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఈ భాషలు అభ్యసించిన వారికే లభించాయి. ఫలితంగా ఆంగ్ల భాష (రవి అస్తమించిని బ్రిటిష్ భాష) అంతర్జాతీయ భాష అయింది.

ప్రస్తుత ప్రపంచంలో వలసవాదం లేదు. వలసవాద దేశాల నుంచి వలస దేశాలు స్వాంతంత్ర్యాన్ని పొందాయి. అయినప్పటికీ వలసవాద దేశాల భాషలనే ప్రపంచంలో అత్యధిక దేశాలవారు ఆదరిస్తున్నారు. దానికి కారణం ఈ దేశాలే అభివృద్ధి చెందిన దేశాలుగా రూపాంతరం చెంది శాస్త్ర, సాంకేతిక రంగాలలో ముందజ వేయడం, విజ్ఞాన శాస్త్ర అంశాలు ఆ భాషల్లోనే (ఉదాహరణ ఇంగ్లీష్) రచింపబడటం, ఉదోగ ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభించడం, మరీ ముఖ్యంగా అంతర్జాతీయంగా వివిధ దేశాల మధ్య అనుసంధాన భాషగా ఇంగ్లీష్ ఉండడం వంటి అంశాలున్నాయి. ఈ అంశాల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముఖ్యంగా భారతదేశంలో ప్రజలు ఆంగ్ల భాషను అభ్యసించారు. అభ్యసిస్తున్నారు,అభ్యసించాలి కూడా.దానికి ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయరు.కానీ ప్రస్తుతం మన మాతృభాష తెలుగును - మాధ్యమంగా గాని, భాషగా గాని చదవకుండానే పరభాషా మాధ్యమంను (మీడియం - ఇంగ్లీషు) , భాషలను (తెలుగేతరములు) తలకెత్తు కోవడమే ప్రస్తుతం ప్రధాన సమస్య.

తెలుగు రాష్ట్రాలలో ఆంగ్ల భాషను మొదట ప్రాధమిక లేదా మాధ్యమిక పాఠశాల స్థాయిల్లో ఒక విషయంగా (సబ్జెక్ట్) గానే నేర్చుకోనేవారు. సాంఘిక శాస్త్ర సాంకేతిక అంశాలకు చెందిన విషయాలను (సబ్జెక్టులు) మాతృభాషా మాధ్యమంలోనే చదువుకొని ఆయా విషయాలను ఆకళించుకొనేవారు. అయితే 1980-90 దశకాల్లో వచ్చిన మార్పుల కారణంగా ముఖ్యంగా ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ ప్రభావాల కారణంగా తల్లిదండ్రులు, ప్రభుత్వాల వైఖరుల్లో పెనుమార్పులు వచ్చాయి. తమ పిల్లలు ఈ పోటీ ప్రపంచంలో మనగలగాలంటే ఆంగ్ల మాధ్యమమే శరణ్యమన్న అభిప్రాయానికి వీరు వచ్చారు. ఈ పరిస్థితి ఎలా తయారయిందంటే గురజాడ అప్పారావుగారి "ముత్యాల సరాలు" గేయంలోని ఒక పాత్ర" ఒక చోట

"పొట్ట కూటికి నేర్చు విద్యలు
పుట్టకీట్లు కదల్చెనా"3 అని అంటుంది. ఉపాధి కోసం అభ్యసించిన భాష తమ సంస్కృతి మూలాలనే దెబ్బ తీసేలా ఉండడం ఆక్షేపణీయం.ఈ స్థితి ఇలాగే కొనసాగితే తెలుగు భాష మనుగడకే ప్రమాధకరమయిన పరిస్థితులు ఏర్పడతాయని

పండితులు యునెస్కో నివేదికను అనుసరించి అంటున్నారు. అయితే ఇప్పుడేమయింది. ఏదో భాష ఉందిగా అనేవాళ్ళూ అంటారు. వారికోసం

మాతృభాష అంటే ఏమిటి? అదే ఎందుకు ? : మనిషి తల్లి కడుపున పడి శిశువుగా పుట్టినప్పటి నుంచి వింటూ, అర్థం చేసుకొంటూ, మాట్లాడుతూ - ఇంటి నుంచీ, పరిసరాల నుంచి అలవరచుకొన్నదే మాతృభాష. ఒక్క మాటలో చెప్పాలంటే ఎటువంటి అభ్యసన క్లిష్టతా లేకుండా మనిషికి సహజంగా అలవడేది మాతృభాష. మాతృభాష మాధ్యమం ద్వారా విషయాన్ని (సబ్జెక్ట్) బోధించినప్పుడు అది విద్యార్థికి తేలికగా అర్థమౌతుంది. అంతేగాక ఈ విధానం విద్యార్థి యొక్క శారీరక, మానసిక ఎదుగుదలకు, సర్వతోముఖాభివృద్ధికి దారితీసేదిగా ఉంటుంది. అదే విషయాన్ని (సబ్జెక్ట్) విద్యార్థి పరభాషా మాధ్యమం ద్వారా నేర్చుకోవాలంటే విద్యార్థి ఆ విషయాన్ని (సబ్జెక్ట్ )అర్థం చేసుకోవడానికీ, అవగాహనలోకి తెచ్చుకోవడానికి అతని మస్తిష్కం చాలా కష్టపడవలసి వస్తుంది. అభ్యసనంలో కష్టం - క్లిష్టత ఉన్నప్పుడు విషయం (సబ్జెక్ట్) సరిగా అర్థంకాని పరిస్థితి వస్తుంది. తెలుగు రాష్ట్రాలలో చాల మంది విద్యార్థులు ఆయా విషయాలలో (సబ్జెక్ట్) మార్కులు పొందుతున్నా ఆశించిన స్థాయిలో వారి విద్యాస్థాయి ప్రమాణాలు ఉండటం లేదని విమర్శలు వస్తున్నాయి.

నిజానికి తెలుగు రాష్ట్రాలలో నూటికి 95% ప్రజానీకం సాధారణ మధ్య తరగతి, బడుగు బలహీన వర్గాల వారే. వీరి మాతృభాష తెలుగే .వీరిదైనందిన వ్యవహారాలలో గానీ, ఇంటా బయటా కానీ ఉపయోగించే భాష తెలుగే. విద్యార్థులు కూడా ఇంటిలోనూ, బయట సాధారణ వ్యహారాలలోనూ తెలుగునే ఉపయోగిస్తారు. అయినప్పటికీ తెలుగు రాష్ట్రాలలోని తల్లిదండ్రులు తమ పిల్లలు పోటీ ప్రపంచంలో ముందుకు దూసుకుపోవాలనీ పరాయి దేశాల్లో డాలర్లు సంపాదించాలనీ పిల్లలు పుట్టినప్పటి నుంచే అందరాని లక్ష్యాలను నిర్దేశించుకొని పై వాస్తవ పరిస్థితులను విస్మరించి ఆంగ్ల భాషా మాధ్యమాలలో తమ పిల్లల్ని చదివిస్తున్నారు. చివరికి విద్యార్థులు ఇటు తెలుగుకి అటు ఇంగ్లీషుకు కాకుండా "రెండింటికీ చెడిన రేవడి" లా తయారువుతున్నారు.

**మాతృభాషతో మన్ననలు** : తెలుగు రాష్ట్రాలలో క్రిందటి తరం వరకూ విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని తెలుగు భాషా మాధ్యమంలోనే చదువుకున్నారు. ఈ మాధ్యమం ద్వారానే గణిత విజ్ఞాన శాస్త్రాలను వైద్య శాస్త్రాన్ని, ఆంగ్లాన్ని అభ్యసించారు. అలా అభ్యసించిన ఎందరో నేడు విదేశాలలో లబ్ధప్రతిష్ఠులయిన నిపుణులుగా, దేశంలో అత్యున్నత అధికారులుగా పేరు పొందారు.తొలి తరపు

స్వాతంత్ర్య సమరయోధుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, రాజకీయ ప్రముఖులు భోగరాజు పట్టాభి సీతారామయ్య, టంగుటూరి ప్రకాశం పంతులు, శాస్త్రవేత్త ఎల్లాప్రగడ వెంకట సుబ్బారావు ఇలా ఒకరా,ఇద్దరా ఎందరో మహానుభావులు తెలుగు మాధ్యమంలోనే చదువుకొని విజయకేతనాలు ఎగురవేశారు.ఎదగడానికి మాధ్యమం అడ్డుకాదని నిరూపించారు.

**మాతృభాష ఘనత** : విద్యార్థుల విద్యాభ్యాసం మాతృభాషలోనే కొనసాగాలని ఎందరో మేధావులు సూచించారు. 1918వ సం॥లో గాంధీ మహాత్ముడు బీహార్‌లో విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని "మాతృభాషను నిర్లక్ష్యం చేయడం తల్లిని అవమానించడంతో సమానమని" పేర్కొన్నాడు. రవీంద్రనాథ్ ఠాగూర్, కొమర్రాజు వెంకట లక్ష్మణరావు వంటివారు "సొంత భాషలో చదువుకోవడం తల్లి పాలు త్రాగి పెరగడంతో సమానమనీ, పరభాషలో చదువుకోవడం పోతపాలు తాగి బ్రతకడం లాంటిద"ని పేర్కొన్నారు. ప్రఖ్యాత ఆంగ్ల నాటక కర్త జార్జ్ బెర్నార్డ్ షా "మాతృభాష సరిగ్గా నేర్పని వారికి ఇతర భాషలు లొంగవు" అని ముందుగా మాతృభాషలో పట్టు సాధించమని సూచించారు. మాతృభాషలో ఎంత గట్టి పట్టు ఉంటే పరభాషలు అంత తేలికగా అలవడతాయనీ మేధావులంతా పేర్కొంటున్నారు. ఎందరు ఎన్ని విధాలుగా చెబుతున్నా మాతృభాషపట్లా, మాతృభాషా మాధ్యమం పట్లా అలముకున్న కారుచీకట్లు అలాగే ఉండి పోయాయి.

**జాతీయ విద్యా విధానం 2020** : పరిస్థితులు ఇలా ఉంటే కారుచీకటిలో కాంతిరేఖలా ఇటీవల కేంద్రప్రభుత్వం జాతీయ విద్యా విధానం 2020 ను తీసుకువచ్చింది.అది దేశంలోని వివిధ ప్రాంతాల మాతృభాషలు, ప్రాంతీయ భాషలు మనుగడ సాగించేలా సూచనలెన్నో చేసింది.పాటించాల్సింది ప్రభుత్వాలూ,ప్రజలే. జాతీయ విద్యా విధానం 2020 లోని బహుభాషావాదం, భాష శక్తి (4.11) ప్రకారం "చిన్న పిల్లలు అనేక విషయాలను తమ ఇంటిభాషలో / మాతృభాషలో అయితే చాలా త్వరగా సులభంగా నేర్చుకోగలుగుతారు, అర్థం చేసుకోగలుగుతారనేది అందరికీ తెలిసిన సంగతే. ఇంతిభాష సాధారణంగా మాతృభాష లేదా స్థానిక సమాజం మాట్లాడే భాషే అయివుంటుంది.అయితే కొన్ని సందర్భాలలో బహుభాషలు మాట్లాడే కుటుంబాల్లో ఇతర కుటుంబ సభ్యులు మాట్లాడేది ఇంటిభాష అవుతుంది.ఒకోసారి అది మాతృభాషకు లేదా స్థానిక భాషకు భిన్నమైనదిగా కూడా ఉండొచ్చు.వీలైన ప్రతిచోట కనీసం 5వ తరగతి వరకు ఇంకా వీలైతే 8వ తరగతి వరకు ఆపై వరకూ కూడా బోధనా మాధ్యమంగా ఇంటిభాష /మాతృభాష/స్థానిక భాషే వుండాలి.ఆ

తదనంతరం ఇంటి/ స్థానిక భాషను ఒక భాషగా బోధించడాన్ని కొనసాగించవచ్చు.. ఈ విధానాన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు రెండూ కూడా పాటించాలి. సైన్స్ తో పాటు అగ్రశ్రేణి పాఠ్యపుస్తకాలను ఇంటిభాషలో / మాతృభాషలో అందుబాటులోనికి తేవాలి.పిల్లలు మాట్లాడే భాషకు బోధనా మాధ్యమంగా ఉన్న భాషకు ఎలాంటి అగాథం లేకుండా సత్వరమే అన్ని చర్యలూ తీసుకోవాలి......."[4].

నిజానికి ఈ సూచనలు అధునకమైనవని అనుకొనక్కరలేదు.మన విద్యావిధానం పై పూర్వం డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ కమిటీ, కొఠారి కమిషన్ వంటివి చేసిన సూచనలే.ఎటొచ్చీ ప్రజలూ పాలకులే వీటిని అంతగా పట్టించుకోవడం లేదు.అది మన దురదృష్టం అనుకోకుండా మన మాతృభాష తెలుగు పరిరక్షణకు మనమే నడుం బిగించాలి. ప్రపంచంలో అందమైన లిపి ఉన్న భాషలలో ఒకటైన భాష, రాసినట్లే ఉచ్చరించడం ఉచ్చరించినట్లే రాయడం గల సలక్షణ భాష, అన్నింటికీ మించి వీనులకు విందు కలిగించే భాష అటువంటి తెలుగుభాష యొక్క మాధుర్యాన్ని మనందరంఅనుభవిద్దాం, భవిష్యత్ తరాలకు అందిద్దాం అని తెలియజేస్తూ "తెలుగుపూలు" అనే శీర్షికలో నార్ల చిరంజీవిగారు చెప్పిన పద్యాన్ని స్మరించుకుందాం.

"జన్మభూమి కన్న స్వర్గంబు వేరేది!
మాతృభాషకన్న మధురమేది?
తల్లికన్న వేరె దైవమింకేదిరా?
తెలియుమోయి నీవు తెలుగు బిడ్డ!"[5].



**విల్లూరి అప్పల సత్యనారాయణ**

ఆంధ్రోపన్యాసకులు

శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల యలమంచిలి, అనకాపల్లి జిల్లా.

చరవాణి : 92472 31382

**ఆధార గ్రంథాలు :**

1. తెలుగు భాషా చరిత్ర, ఆచార్య వెలమల సిమ్మన్న. పేజి నం.1.
2. ఈనాడు మెయిన్ ఎడిసన్ ఇంటర్వ్యూ. తేది. 27-7-2018.
3. గేయ సంకలనం - ముత్యాల సరాలు, గురజాడ అప్పారావు, విశాలాంధ్ర పబ్లికేషన్స్, పేజి.7.
4. జాతీయ విద్యా విధానం 2020 - అంతర్జాలం, పేజి నం.75.
5. తెలుగు పూలు సంకలనం, నార్ల చిరంజీవి.